క్లుప్తంగా

ప్రశాంతంగా గురుకుల ప్రవేశపరీక్ష



పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థులు

సిర్పూర్(టి): మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకులాల్లో ప్రవేశానికి ఆదివారం నిర్వహించిన వీజీసెట్ 5వ తరగతి ప్రవేశపరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. మండల కేంద్రంలోని మూడు పరీక్ష కేంద్రాల్లో 1043 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 993 మంది పరీక్షలకు హాజరైనట్లు డీసీవో బాలరాజు తెలిపారు.

ఏడోరోజు కొనసాగిన వీవోఏల సమ్మె

ఆసిఫాబాద్‌అర్బన్: ఐకేపీ వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలన్న డిమాండ్లతో తలపెట్టిన నిరవధిక సమ్మె ఆదివారం ఏడోరోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వీవోఏ ఉద్యోగుల సంఘం నాయకులు రమా, రమాదేవి, శంకర్‌లు మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ చేపట్టిన సమ్మె వారం రోజులు గడుస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో వినోద్, జయలక్ష్మి, ఫైమా తదితరులు పాల్గొన్నారు.

విగ్రహావిష్కరణ

ఆదిలాబాద్‌రూరల్: మండలంలోని చించుఘాట్ పరిధిలోని దివ్యగూడలో నూతనంగా ఏర్పాటు చేసిన కిక్రి వాయిద్యా కళాకారుడు కుమ్ర లింగు విగ్రహాన్ని ఆదివారం ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, ఎంపీపీ గండ్రత్ రమేశ్, సర్పంచ్ కుమ్ర శ్యాంరావ్, జంగు బాపు, పరమేశ్వర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎల్‌డీఎం సమన్వయకర్తల నియామకం

బోథ్: యువతలో నాయకత్వ లక్షణాలు పెంపొందించడం కోసం ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఎస్టీ నియోజకవర్గాల్లో లీడర్‌షిప్ డెవలప్‌మెంట్ మిషన్‌లో భాగంగా బోథ్, ఖానాపూర్‌లకు సమన్వయకర్తలను నియమించింది. బోథ్ కు ధన్నూర్ గ్రామానికి చెందిన పసుల చంటి, ఖానాపూర్‌కు బోథ్‌కు చెందిన మల్లెపూల సత్యనారాయణలను నియమించారు.

సన్మానం

బోథ్: లీడర్‌షిప్ డెవల్‌మెంట్ మిషన్‌లో భాగంగా బోథ్ నియోజకవర్గ కో ఆర్డినేటర్‌గా నియమితులైన పసుల చంటిని నేరడిగొండ మండలానికి చెందిన సెరికల్చర్ లైసెన్ అధికారిణి రాథోడ్ పార్వతి ఆదివారం బోథ్ మండల కేంద్రంలో సన్మానించారు. బానోత్ కర్ణ, మండల కన్వీనర్ మహేందర్, రవీందర్, గంగారెడ్డి, ప్రవీణ్, శ్రీకాంత్, శశికాంత్ పాల్గొన్నారు.

విజయవంతం చేయండి

జైనథ్: జిల్లా కేంద్రంలో ఈనెల 26న కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించే నిరుద్యోగ నిరసన ర్యాలీని విజయవంతం చేయాలని ఏఎంసీ మాజీ చైర్మన్ సంజీవ్‌రెడ్డి కోరారు. ఆదివారం మండలంలోని దీపాయిగూడ, ఆనంద్‌పూర్, కూర, కరంజి, ఖాప్రి, పెండల్‌వాడ, నిరాల, బాలాపూర్, లేకర్‌వాడ, మాండగాడ, భోరజ్, తరోడ గ్రామాల్లో పర్యటించారు. నిరుద్యోగుల ఉసురుతీస్తున్న బీఆర్ఎస్‌కు తగిన గుణపాఠం చెప్పాలన్నారు.

సాక్షి సినిమాలు

ఆసిఫాబాద్

కుమురంభీం	: విరూపాక్ష

కాగజ్‌నగర్

వెంకటరమణ	: విరూపాక్ష

\- ఆసిఫాబాద్‌అర్బన్

కూరగాయల ధరలు

కూరగాయలు	ధర(కిలో)
టమాటా	రూ.20
సిమ్లామిర్చి	80
దోసకాయ	60
చామగడ్డ	60
వంకాయ	60
బీరకాయ	60
కాకరకాయ	60
బెండకాయ	60
అలసంద	40
దొండకాయ	60
పచ్చిమిర్చి	50
పాలకూర	40
సోరకాయ	60
రతాళం	60
గోబి(పూల్)	80
క్యాబేజి	60

-ఆసిఫాబాద్‌అర్బన్

సాగు.. బాగు!



లోడుపల్లిలో సాగవుతున్న బెండ

- స్వల్పకాలిక పంటలతో లాభాలు
- కూరగాయల సాగుపై మక్కువ
- సంతలు, గ్రామాల్లో విక్రయాలు
- ఆదర్శంగా నిలుస్తున్న లోడుపల్లి రైతులు



కందగడ్డ సాగు చేస్తున్న రైతులు

పెంచికల్‌పేట్: స్వల్పకాలిక పంటలతో పాటు అధిక ఆదాయాన్ని ఇచ్చే ఆకుకూరలు, కూరగాయలు, దుంపలను సాగు చేస్తూ సన్న, చిన్నకారు రైతులు లాభాలు అర్జిస్తున్నారు. మండలంలోని లోడుపల్లి గ్రామానికి చెందిన పలువురు రైతులు తమకున్న 10 నుంచి 20గుంటల భూముల్లో అనేక రకాల పంటలు సాగు చేస్తూ విక్రయాలు జరుపుతున్నారు.

అనేక రకాల పంటల సాగు..

లోడుపల్లి గ్రామంలో సుమారు 100 మాలీ కుటుంబాలు ఉన్నాయి. వీరంతా వ్యవసాయమే జీవనాధారంగా జీవిస్తున్నారు. వీరు గ్రామంలో బోరుబావులు, బావుల ద్వారా పంటలు సాగు చేస్తున్నారు. ఒక వైపు పత్తి, వరి పంటలతో పాటు చిన్నపాటి సాగు భూమిలో మిర్చి, ఆకుకూరలు, ఉల్లిగడ్డ, వంకాయ, టమాటా, బెండకాయ, చిక్కుడు, బీరకాయ, అల్లెంత, కంద గడ్డలను సాగు చేస్తున్నారు. కాలానికి అనుగుణంగా స్వల్పకాలిక పంటలను సాగు చేస్తున్నారు. పండించిన పంటలను మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో ఉదయాన్నే విక్రయిస్తున్నారు. మరోవైపు పెంచికల్‌పేట్, చేడ్వాయి, సలుగుపల్లి సంతలతో పాటు కాగజ్‌నగర్ పట్టణానికి పంటలను తరలించి విక్రయాలు జరుపుతున్నారు. భూమిలో ఒక పంట పూర్తయ్యాక మరో పంటను జూన్ నెల వరకు సాగు చేస్తూ వారానికి సుమారు రూ. 10వేల వరకు ఆదాయాన్ని పొందుతున్నారు.

స్వల్పకాలిక పంటలతో లాభం



సాంప్రదాయ పంటలతో పాటు మాకున్న ఎకరం భూమిలో కూరగాయలను సాగు చేస్తున్నాం. రెండు నుంచి మూడు నెలల్లో చేతికొచ్చే పంటలు ఎక్కువగా పండిస్తున్నాం. తక్కువ భూమిలో రకరకాల పంటలను సాగు చేస్తుండటంతో లాభాలు గడించవచ్చు. పంటలకు చీడపీడలు సోకకుండా జాగ్రత్తలు తీసుకుంటూ సాగులో మంచి ఫలితాలు సాధిస్తున్నాం.

\- మౌనిక, మహిళా రైతు, లోడుపల్లి

వంతెనలు లేక ఇబ్బందులు

- అత్యవసర పనులకు సైతం తప్పని తిప్పలు
- వరదలు వస్తే వాగులు దాటలేని పరిస్థితి
- వేసవిలో పనులు ప్రారంభించాలని డిమాండ్



రణవెల్లి గ్రామానికి వెళ్లే దారిలో ఉప్పొంగిన వాగు (ఫైల్)



శివపెల్లి గ్రామానికి వెళ్లే దారిలో వాగు

చింతలమానెపల్లి: మండలంలోని చాలా గ్రామాలకు రహదారులు, వంతెనలు లేని పరిస్థితుల్లో మండల వాసులు ఇబ్బందులు పడుతున్నారు. ఆయా గ్రామాల సరిహద్దుల్లో ప్రవహించే వాగులపై వంతెనలు నిర్మించకపోవడంతో వర్షాకాలంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతంగా ఉన్నాయి. కనీసం ఈ వేసవిలోనైనా వంతెన నిర్మాణ పనులు ప్రారంభించి వర్షాకాలంలోపు పూర్తి చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

నిర్మాణాలు పూర్తి చేస్తారా..?

మండలంలోని నాయకపుగూడ గ్రామానికి వెళ్లే మార్గంలో వంతెన పనులు నిలిచిపోయాయి. దిందా వాగుపై వంతెనకు నిధులు మంజూరైనా అటవీ అనుమతులు లేక పనులు సాగడం లేదు. మండలంలోని శివపెల్లి గ్రామానికి రహదారి నిర్మాణంతో పాటు వంతెనలు మంజూరు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. మండలంలోని రుద్రాపూర్ -హేటిగూడ గ్రామాల మధ్యలోని వాగుపై వంతెన నిర్మాణం పూర్తి చేసినా ఇరువైపులా రహదారి నిర్మాణం పూర్తి చేయాలని అక్కడి ప్రజలు కోరుతున్నారు. వచ్చే వర్షాకాలంలోగా పనులు పూర్తి చేయాలంటే వెంటనే పనులు మొదలు పెట్టాల్సిన అవసరం ఉందని ప్రజలు పేర్కొంటున్నారు.

చదువులకూ ఇబ్బందే..

వంతెనలు లేని కారణంగా ఆయా గ్రామాల్లో విద్యార్థులకు చదువులు కూడా ఇబ్బందిగా మారాయి. గ్రామాలలో ఉన్నత విద్యకు అవకాశాలు లేకపోగా విద్యార్థులు మండలకేంద్రాలు, సమీపంలోని వివిధ గ్రామాల పాఠశాలల్లో చదువుకోవాల్సిన పరిస్థితి ఉంది. నాయకపుగూడలో కనీసం ప్రాథమికస్థాయి విద్య కూడా అందుబాటులో లేదు. విద్యార్థులకు చదువుపై ఆసక్తి ఉన్నా రవాణా సౌకర్యాలు లేక పాఠశాలలకు వెళ్లడం లేదని, దీంతో విద్యాపరంగా వెనకబాటుకు గురవుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు.

వంతెనలు లేని పలు గ్రామాలు..

మండలంలోని పలు గ్రామాలకు వంతెనలు లేక వర్షాకాలంలో బాహ్యప్రపంచంతో సంబంధాలు తెగిపోతున్నాయి. నాయకపుగూడ, దరంపెల్లి, హేటిగూడ గ్రామాలకు వెళ్లే రహదారులపై వాగులు ఉన్నాయి. మండలంలోని శివపెల్లి గ్రామానికి వెళ్లాలంటే ఏకంగా రెండు వాగులు దాటాల్సిన పరిస్థితి ఉంది. మండలంలోని నాయకపుగూడకు వంతెన మంజూరైనా పనులు పూర్తి చేయకపోవడంతో అసంపూర్తిగా నిలిచిపోయింది. దిందా, బూరెపల్లి గ్రామాలకు వెళ్లే మార్గంలో లోలెవల్ వంతెనలు ఉన్నా వర్షాకాలంలో చిన్నపాటి వర్షం కురిసినా రాకపోకలు నిలిచిపోతున్నాయి. దిందా గ్రామానికి వెళ్లే మార్గంలో హైలెవల్ వంతెన నిర్మాణానికి గ్రామస్తులు పలుమార్లు పోరు బాటపట్టారు. పాదయాత్రలు, నిరాహార దీక్షలు నిర్వహించారు. అధికారులు నిర్మాణానికి హామీ ఇచ్చినా వంతెన మాత్రం నిర్మాణానికి నోచుకోలేదు.

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం

- ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామన్న, అభివాదం చేస్తున్న ఎమ్మెల్సీ గంగాధర్ గౌడ్

జైనథ్: సీఎం కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముందుకుపోతున్నారని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. ఆదివారం మండలంలోని మాకోడ గ్రామంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి ఎమ్మెల్సీ గంగాధర్ గౌడ్‌తో కలిసి పాల్గొన్నారు. బీఆర్ఎస్ బలోపేతం కోసం కార్యకర్తలు, నాయకులు చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. ఓటమి భయంతోనే బీజేపీ, కాంగ్రెస్ నాయకులు చేస్తున్న విమర్శలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. రాజకీయ పబ్బం గడుపుతున్న బీజేపీకి తగిన బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రౌత్ మనోహర్, రోకండ్ల రమేశ్, తుమ్మల వెంకట్ రెడ్డి, సర్పంచ్ లింగారెడ్డి పాల్గొన్నారు.

'కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేస్తున్నారు'

ఎదులాపురం: కార్పొరేట్ కంపెనీలకు మోదీ ఊడిగం చేస్తున్నారని సీపీఐ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్ ఆరోపించారు. ఆదివారం జీడీసీ కాలనీలో సీపీఐ ఇంటింటికీ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపైన దేశ వ్యాప్తంగా సీపీఐ ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా చట్టాలను సవరించారని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో మోదీకి తగిన బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్, పప్పు, నూనె ధరలు పెంచి, సామాన్యుడి నడ్డి విరుస్తున్నారన్నారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎస్.విలాస్, సభ్యురాలు నళినిరెడ్డి, పట్టణ కార్యదర్శి అరుణ్ కుమార్, కృష్ణవేణి, అమీనా, మెహబూబ్, మెస్రం భీంరావ్, బెజ్జంకి నర్సింగ్, బోస్, స్వామి, శర్మ, ప్రకాష్, సంటెన్న పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

తాండూర్: కాంగ్రెస్ శ్రేణులు ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ దిష్టిబొమ్మ దహనం చేసిన చర్యకు ప్రతి చర్యగా, రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను మండల కేంద్రంలో బీజేపీ శ్రేణులు దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిన రేవంత్‌రెడ్డి, నీతులు వల్లించడం విడ్డూరంగా ఉందన్నారు. నీతి నిజాయతీ కలిగిన ప్రజానాయకుడు ఎమ్మెల్యే ఈటెలను విమర్శించడం సిగ్గు చేటన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ ఒకటేనని ఆరోపించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మహీధర్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు పుల్లం తిరుపతి, కొయ్యల ఏమాజీ, నాయకులు కృష్ణదేవరాయలు, గోవర్ధన్, సుధీర్‌గౌడ్, విజయ్‌కుమార్, శేషగిరి, భరత్, విష్ణు కళ్యాణ్, ప్రదీప్, విగ్నేష్, బాలకృష్ణ, అరుణ్, శ్రావణ్ పాల్గొన్నారు.

యువతికి అండగా బీఆర్ఎస్ నాయకులు

ఉట్నూర్‌రూరల్: మండలంలోని బీర్సాయిపేట గ్రామానికి చెందిన చెన్నూరి రవళి తన చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయింది. కాగా గత రెండు నెలల నుంచి అనారోగ్యంతో బాధపడుతుండడంతో బీఆర్ఎస్ నాయకులు బాధవత పూర్ణ చందర్‌నాయక్ హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చేర్పించి, వైద్యం అందించారు. మండల పర్యటనలో భాగంగా నాయకులు రవళి ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.

సంప్రదాయాలను కాపాడాలి

ఉట్నూర్‌రూరల్: ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలను కాపాడాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వెడ్మ బొజ్జు పటేల్ కోరారు. ఆది వారం ఉట్నూర్ మండలంలోని కొత్తగూడ గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. చాలా మంది మత మార్పిడి చేస్తూ వారి సంస్కృతికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఆదివాసీలకు ఈమాసం ఎంతో పవిత్రమైనదన్నారు. కార్యక్రమంలో కటోడ వెడ్మ దేవు, పటేల్ వెడ్మ భీంరావు, ఇంద్రు, శ్యాంరావు, ఆత్రం శ్యామ్‌రావు, జ్యోతిరాం, తొడసం సుమన్, విశ్వేరరావు, గంగు, జంగు తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు సేవలు సద్వినియోగం చేసుకోవాలి

తాంసి: బ్యాంకు సేవలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా నాబార్డ్ అధికారి వీరభద్రుడు అన్నారు. ఆదివారం భీంపూర్ మండల కేంద్రంలో రైతువేదికలో పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు నాబార్డ్ సేవల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. బ్యాంకు అధికారులు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి పేదలు, వెనుకబడిన వారి అభ్యున్నతికి పాటు పడాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ లింబాజీ, డ్రీం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, సర్పంచ్‌లు గంగారం, రవీందర్, మాణిక్‌రావు పాల్గొన్నారు.

బుద్ధ విగ్రహం పనుల పరిశీలన



విగ్రహం ఏర్పాటు పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

సిర్పూర్(టి): మండల కేంద్రంలోని నాగమ్మ చెరువులో నూతనంగా నిర్మిస్తున్న గౌతమ బుద్ధవిగ్రహం ఏర్పాటు పనులను ఆదివారం సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బుద్ధ విగ్రహం ఏర్పాటు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఆయన సూచించారు. నాగమ్మ చెరువును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామన్నారు. ఆయన వెంట మండల కోఆప్షన్ సభ్యుడు కిజర్ హుస్సేన్, సర్పంచ్‌లు యాదగిరి బ్రహ్మయ్య, నాయకులు ఇఫాత్ హుస్సేన్ తదితరులు ఉన్నారు.

'చలో హైదరాబాద్' పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న సీఐటీయూ నాయకులు



కౌటాలలో..

చింతలమానెపల్లి: ఈనెల 29న హైదరాబాద్‌లో సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించనున్న సభను విజయవంతం చేయాలని కోరుతూ చలో హైదరాబాద్ పోస్టర్లను ఆదివారం మండలంలోని రవీంద్రనగర్‌లో ఆవిష్కరించారు. జిల్లా నాయకులు వెలిశాల క్రిష్ణమాచారి మాట్లాడుతూ హమాలీ కార్మికులకు సంక్షేమ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని ఆయన తెలిపారు. సభకు శ్రామిక వర్గాల ప్రజలు భారీగా తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో హమాలీ సంఘం మండల నాయకులు పోషన్న, రమేశ్, మధునయ్య, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

కౌటాలలో..

కౌటాల: హమాలీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని సీఐటీయూ సంఘం జిల్లా నాయకులు వెలిశాల క్రిష్ణమాచారి అన్నారు. చలో హైదరాబాద్ కార్యక్రమం పోస్టర్లను ఆయన ఆదివారం కౌటాలలో విడుదల చేశారు. కార్యక్రమంలో హమాలీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు పెరుగు విఠల్, సంఘం సభ్యులు చింతల దేవాజీ, బుర్స మొండి, ఏమ్మాజీ, అరుణ్, పోశయ్య, సిద్ధయ్య, మల్లేష్, మనోహర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

భక్తుల సౌకర్యార్థం బోర్‌వెల్ ఏర్పాటు



బోర్‌వెల్ పనులు ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ

రెబ్బెన: మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ ఆలయ భక్తుల సౌకర్యార్థం ఎమ్మెల్యే ఆత్రం సక్కు బోర్‌వెల్ మంజూరు చేసినట్లు జెడ్పీటీసీ వేముర్ల సంతోష్, ఎంపీపీ జుమ్మిడి సౌందర్య తెలిపారు. ఆదివారం ఆలయ ఆవరణలో నూతన బోర్‌వెల్ ఏర్పాటు పనులను ప్రారంభించారు. వారు మాట్లాడుతూ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద తాగునీటి వసతి లేకపోవటంతో ఆలయ కమిటీ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. భక్తులకు తాగునీటి వసతిని కల్పించేందుకు సకాలంలో స్పందించి బోర్‌వెల్‌ను మంజూరు చేసిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ అహల్యాదేవి, ఎంపీటీసీ పెసరు మధునయ్య, కోఆప్షన్ సభ్యుడు జహురోద్దీన్, టీఆర్ఎస్ మహిళా మండల అధ్యక్షురాలు అన్నపూర్ణ అరుణ, సొసైటీ అధ్యక్షుడు కిష్టాగౌడ్, నాయకులు చిరంజీవిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కోదండ రామాలయ నిధులపై విచారణ జరిపించాలి



మాట్లాడుతున్న అధికార ప్రతినిధి అంజనేయులుగౌడ్

రెబ్బెన: గోలేటి టౌన్‌షిప్‌లోని కోదండ రామాలయానికి సంబంధించిన నిధులపై విచారణ జరిపించాలని బీజేపీ అధికార ప్రతినిధి కేసరి అంజనేయులుగౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం గోలేటిలోని బీఎంఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆలయ కమిటీ గత ఆరేళ్ల నుంచి భక్తులకు, కమిటీ సభ్యులకు లెక్కలు చెప్పకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటుందని ఆరోపించారు. భక్తులు, సింగరేణి ఉద్యోగులు చందాల రూపంలో ఆలయానికి అందించిన నిధులను టీబీజీకేఎస్, ఏఐటీయూసీ కార్మిక సంఘాలకు దారాధత్తం చేశారన్నారు. కార్మిక సంఘాలకు ఇచ్చిన నిధులతో పాటు, ఆలయానికి సంబంధించిన నిధులు దుర్వినియోగం అవుతున్నాయని పేర్కొన్నారు. ఆలయానికి సంబంధించిన నిధులపై విచారణ చేపట్టి దుర్వినియోగమైన నిధులను వెంటనే రికవరీ చేయాలన్నారు. సమావేశంలో బీఎంఎస్ బ్రాంచి కార్యదర్శి అంబేద్కర్, నాయకులు రమేశ్, రాజేష్, లక్ష్మయ్య, ప్రసాద్, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్లీనరీని విజయవంతం చేయండి



మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్

నార్నూర్: బీఆర్ఎస్ ప్లీనరీని విజయవంతం చేయాలని జెడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కులు పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని మాన్కపూర్‌లో సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఈనెల 25న ఆసిఫాబాద్‌లో జరిగే బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ మహాసభకు హాజరుకావాలన్నారు. ప్రతీ గ్రామంలో పార్టీ జెండా ఆవిష్కరించాలన్నారు. సమావేశంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి: ఖానాపూర్ నియోజకవర్గ స్థాయిలో ఈనెల 25న నిర్వహించే ప్లీనరీ సమావేశానికి కార్యకర్తలు భారీ తరలిరావాలని ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్ కోరారు. ఆదివారం మండల కేంద్రంలోని కాగ్నే ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలతో సమావేశమయ్యారు. ప్లీనరీ సమావేశానికి ప్రజలను తరలించేందుకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. బీఆర్ఎస్ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. సమావేశంలో ఎంపీపీ పోటే శోబాబాయి, ఏఎంసీ చైర్మన్ జాదవ్ శ్రీరాంనాయక్, పీఏసీఎస్ చైర్మన్ మారుతి డోంగ్రె, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు మహ్మద్ అంజద్, షేక్ సుఫీయన్, దేవ్ పూజే మారుతి పాల్గొన్నారు.

కండక్టర్ నిజాయతీ

ఆదిలాబాద్: ఆదిలాబాద్ డిపో ఆర్టీసీ కండక్టర్ శ్రీనివాస్ రెడ్డి తన నిజాయతీని చాటుకున్నాడు. ఆదిలాబాద్ నుంచి హైదరాబాద్ వెళ్లే సూపర్‌లగ్జరీ బస్సులో ఆదివారం నిర్మల్ వరకు శాభాజుద్దీన్ అనే ప్రయాణికుడు ప్రయాణించి బ్యాగును మర్చిపోయాడు. గమనించిన కండక్టర్ ఆదిలాబాద్ డిపో మేనేజర్‌కు సమాచారం ఇచ్చారు. ప్రయాణికుడి వివరాలు సేకరించి బ్యాగు అందజేశాడు.

బస్సు సర్వీస్ ప్రారంభం

ఉట్నూర్‌రూరల్: ఉట్నూర్ పట్టణ, గ్రామీణ ప్ర జల సౌకర్యార్థం ఉట్నూర్ నుంచి గుడిహత్నూ ర్, నిర్మల్, ఆర్మూర్ మీదుగా హైదరాబాద్‌కు సూపర్‌లగ్జరీ బస్సు నడపడం జరుగుతుందని ఉట్నూర్ డిపో మేనేజర్ కల్పన ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రిజర్వేషన్ సౌకర్యం కూ డా కల్పించడం జరుగుతుందన్నారు. అవకాశా న్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పరామర్శ

బోథ్: ధన్నూర్ గ్రామానికి చెందిన కారం రవి తండ్రి చిన్నలస్మన్న, భూమన్న, గంగారాం, భోజన్న, సాయన్న, ముస్తఫాలు అనారోగ్యంతో మృతి చెందగా, కుటుంబసభ్యులను బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి దశరథ్ ఆదివారం పరామర్శించారు.